

ఆసీఫ్‌ఖాన్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్

బాలానగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆసిఫ్‌ఖాన్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు రమేశ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పేద ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆసీఫ్‌ఖాన్‌కు రమేశ్ సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



సీఓ సురేశ్‌ను సన్మానిస్తున్న పీఓ ఇంద్రసేన

సహచరుడికి ఘనంగా వీడ్కోలు

అల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ సర్కిల్ డివిజన్ నెంబర్ 114, 115 లో సీఓగా విధులు నిర్వహించిన సురేశ్ కుత్బుల్లాపూర్‌కు శనివారం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన్ను సహచరులు ఘనంగా వీడ్కోలు పలికారు. పీఓ ఇంద్రసేన పుష్పగుచ్ఛం అందించి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ సీఓ ప్రసాద్, ఇతర డివిజన్ సీఓలు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం కాంట్రాక్టర్‌పై డీసీ ఆగ్రహం



ఇండోర్ స్టేడియం ముందున్న ఫ్లెక్సీని చించివేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ గడువు ముగిసినా నిర్వాహకులు కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని ఇండోర్ స్టేడియం ఖాళీ చేయకపోవడంపై మూసాపేట్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందితో వచ్చిన డీసీ దగ్గరుండి సామగ్రి బయట పెట్టించారు. అంతకుముందు స్విమ్మింగ్ కోసం వచ్చిన చిన్నారులు, క్రీడాకారులను బయటకు పంపించారు. పూర్తిస్థాయిలో ఖాళీ చేయించే బాధ్యతను గేమ్స్ ఇన్‌స్పెక్టర్ వీరానందంకు అప్పగించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించడంపై ఇండోర్ స్టేడియం కాంట్రాక్ట్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ చిన్నారెడ్డి, ఏఎంఓహెచ్ కార్తీక్, డీఈ శంకర్, ఏఈ సాయిప్రసాద్, ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ మహంకాళి సూర్యనారాయణ పాల్గొన్నారు.

30న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

బాలానగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గూడ్స్‌షెడ్ రోడ్డులోని రాయల్ ఫంక్షన్ హాలులో ఈ నెల 30న సాయంత్రం 3 గంటలకు ఈ సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, జిల్లా పరిశీలకులు పారిజాత నర్సింహ్మారెడ్డి పాల్గొంటారని చెప్పారు. సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా సత్యసాయి ఆరాధనోత్సవాలు



సత్యసాయిని పల్లకిలో ఊరేగిస్తూ నృత్యరీతులను ప్రదర్శిస్తున్న బాలికలు

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి సమితి బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యసాయి ఆరాధన మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సమితి కన్వీనర్ కృష్ణమోహన్, బాలవికాస్ గురువులు అనిత, ఉదయ్, మహిళా కో ఆర్డినేటర్ రమాదేవిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు శ్రీజ, అమిత, తనిష్క, రిత్విక, చతురశ్రీలచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

బోరబండ ఎంఎంటీఎస్ రైలు సమాచారం

అల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమ(వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే సమయ పట్టికను రైల్వే అధికారులు వెల్లడించారు. ++ గుర్తు కల్గిన రైలు సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే శనివారం నుంచి పునరుద్ధరించినవి.

లింగంపల్లి వైపునకు:

ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం 12:01&&

సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++ అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా వైపునకు:

ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&, సాయంత్రం 16:31 ++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:

ఉదయం 07:20, 08:15, 10:05, సాయంత్రం 16:26++&&, 17:30, 19:10 రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు:

ఉదయం 10:26, సాయంత్రం 18:4

ఘట్‌కేసర్‌కు:

సాయంత్రం 17:36

ఎంఎంటీఎస్.. లోకల్ కష్టాలు!

మధ్యాహ్నం వేళ సర్వీసులు పునరుద్ధరించాలని ప్రయాణికుల వినతి

అల్లాపూర్, ఫతేనగర్, హఫీజ్‌పేట రూట్లలో సర్వీసులు పెంచాలి

అల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర వృద్ధికి మార్గదర్శకంగా నిలిచిన ఎంఎంటీఎస్ (మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం) నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. ఒకప్పుడు నగర శ్రామిక వర్గానికి, మధ్య తరగతి వారికి సేవలందించిన ఈ రైలు సర్వీసులు నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల తడబడుతున్నాయి. కోవిడ్ కారణంగా రద్దు చేసిన 26 ఎంఎంటీఎస్ రైళ్లను ఈ నెల 20న పునరుద్ధరించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఎంఎంటీఎస్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. దీంతో మధ్యాహ్నం ప్రయాణం సాగించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఒకప్పుడు రైలు సమాచారం ప్రయాణికులకు తెలిసేలా అధికారులు టీవీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సమాచారం తెలియక రైలు ఎప్పుడు వస్తుందోనని ప్రయాణికులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.



టికెట్ కోసం క్యూకట్టిన ప్రయాణికులు (ఫైల్)

అందుబాటులో ఉండని సమాచారం..

సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి ముఖ్యమైన స్టేషన్లతో పాటు డబీర్‌పుర, ఫతేనగర్, నెక్లెస్ రోడ్ వంటి చిన్న స్టేషన్లలోనూ రైలు ఏ సమయంలో ఎక్కడ ఉందనే సమాచారం ఉండేది. రైల్వే సమాచారం కోసం స్టేషన్లలో టీవీలు అందుబాటులో ఉండేవి. అంతేగాకుండా ఎంఎంటీఎస్ రైళ్ల స్థితిగతుల సమాచారాన్ని 'ఎస్ సీఆర్‌హైలైట్స్' మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. స్టేషన్లలో టీవీలు లేవు... మొబైల్ యాప్‌లోనూ అప్‌డేట్ అందించడం లేదు. ఇక రైలు రద్దు సమాచారం అసలే అందించడం లేదు. ప్లాట్ ఫాంకు వచ్చి కాసేపు నిల్చున్నాక ఎంక్వైరీలో అడిగితే రైలు రద్దయ్యిందని చెబుతున్నారు. దీంతో రైలు ఏ సమయానికి వస్తుంది.. అసలు రైలు నడుస్తుందా.. రద్దయిందా అనే సమాచారం తెలియక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.



రైలు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు (ఫైల్)

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ఎంఎంటీఎస్ ఎక్కాలంటేనే నగర ప్రజలు భయపడుతున్నారు. ఉదయం, సాయంత్రం తప్ప మిగతా సమయాల్లో సర్వీసుల్ని రైల్వే శాఖ రద్దు చేయటంతో అల్లాపూర్, ఫతేనగర్, హఫీజ్‌పేట్‌తో పాటు అటు ఓల్డ్ సిటీలోని డబీర్‌పుర, యాఖుత్‌పుర బస్తీల వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎంఎంటీఎస్ రైలులో ప్రయాణించే తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. వెంటనే ఈ రూట్లలో సర్వీసులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సర్వీసుల సంఖ్య పెంచాలి



నేను ఫతేనగర్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగిని. ఎంఎంటీఎస్‌లో రోజూ ప్రయాణిస్తుంటా. ఎంఎంటీఎస్ అందుబాటులో ఉండటం మంచిదే. ఒక్కోసారి గంట వేచి చూడాల్సి వస్తోంది. సమయానికి నడపడంతో పాటు సర్వీసులు పెంచితే బాగుంటుంది.

- భారతి, ఉద్యోగి, ఎంఎంటీఎస్ ప్రయాణికురాలు

ట్రైన్ మిస్సయితే అంతే



నేను లక్డీకాపుల్‌లోని ఓ ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేస్తున్నాను. ఉదయం హైటెక్ సిటీ స్టేషన్‌లో రైలు ఎక్కి సమయానికి ఆఫీసుకు చేరుకోగల్గుతున్నా. ఒక్కోసారి అది మిస్సయితే అంతే సంగతి. తదుపరి ట్రైన్ కోసం మరో గంట వెయిట్ చేయాల్సి వస్తోంది. అది వస్తుందో రాదో తెలియదు. రైల్వే సమాచారం అందించడంతో పాటు రైళ్లను పెంచితే బాగుంటుంది.

- సిద్ధేశ్వర్, ఉద్యోగి, లక్డీకాపుల్, ఎంఎంటీఎస్ ప్రయాణికుడు

బీఆర్ఎస్ జెండా చూస్తే భయమెందుకు?

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

● ఫ్లెక్సీల తొలగింపుపై ఆగ్రహం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ జెండా చూస్తే కాంగ్రెస్ నేతలకు వణుకు పుడుతుందని, అందుకే రజతోత్సవ సభ ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించేందుకు అధికారులను పావులుగా వాడుతున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లో పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. కొద్ది గంటల్లోనే హైడ్రా అధికారులు వాటిని తొలగించారు. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని ఆరోపించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఫ్లెక్సీలను ఎలా తొలగిస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఫెక్సీలు ఏర్పాటు చేసుకుంటే తొలగించని అధికారులు బీఆర్ఎస్ ఫెక్సీలు తొలగించడంలో ఆంతర్యమేమిటని నిలదీశారు. బీఆర్ఎస్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడే అధికారులను రిటైర్డ్ అయినా సరే వదిలిపెట్టమని ఎమ్మెల్యే హెచ్చరించారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాధవరం కృష్ణారావు

పేదలకు వరం.. సీఎం రిలీఫ్ ఫండ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గానికి చెందిన ప్రమీలకు రూ.2.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమీల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కృష్ణారావు చెక్కును అందజేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులు 1,062

77 మందికి జైలుశిక్ష

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడుపుతున్న మందుబాబుల మత్తును నగర ట్రాఫిక్ పోలీసులు వదిలిస్తున్నారు. ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఆదేశాల మేరకు.. సిటీలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈనెల- 19 నుంచి 25 వరకు నిర్వహించిన డ్రైవ్‌లో 1,062 మంది మందుబాబులను పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఎప్పటికప్పుడు న్యాయస్థానంలో నిలబెడుతున్నారు. అధిక మోతాదులో తాగి వాహనాలు నడుపుతున్న వారిని, పదే పదే డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడుతున్న మందుబాబులకు మేజిస్ట్రేట్ 77 మందికి 2 నుంచి 5 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ తెలిపారు.

మరో మహిళతో భర్త

● రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

హైదర్‌నగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో మరో మహిళతో భర్త రాసలీలలు సాగిస్తుండగా భార్యకు అడ్డంగా దొరికిపోయాడు. భర్త మరో మహిళతో సహజీవనం చేస్తుండగా బంధువులతో వచ్చిన భార్య రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ఐడీపీఎల్‌కు చెందిన కర్రి దీప్తిరాణి(31)కి శ్రీకాకుళంకు చెందిన సనపాల శివాజీరావు(33)తో 2019లో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల పాప ఉంది. కొంతకాలంగా శివాజీరావు దీప్తిని దూరం పెడుతున్నాడు. ప్రతి చిన్న విషయానికి భార్యతో ఘర్షణ పడేవాడు. అనుమానం వచ్చిన భార్య అపార్ట్‌మెంట్‌లో పనిచేసే వాచ్‌మెన్, చుట్టుపక్కల వారితో వాకబు చేయగా శివాజీ మరో యువతితో సహజీవనం చేస్తున్నాడని తెలుసుకుంది. శనివారం దీప్తి, ఆమె బంధువులతో కలిసి నిజాంపేట రోడ్డులోని శివాజీరావు ఉంటున్న చోటుకు వెళ్లి యువతితో ఉన్న శివాజీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



ఫిరోజ్‌గూడాలో ర్యాలీ నిర్వహిస్తున్న నరేంద్రాచార్యతో స్థానికులు



కొవ్వొత్తుల ర్యాలీలో గాయత్రినగర్ వాసులు

ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలి

● పర్యాటకుల ఆత్మశాంతికై పలు ప్రాంతాల్లో శాంతి ర్యాలీ

బాలానగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో సామాన్యులపై దాడి చేసిన చంపిన ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నరేంద్రాచార్య డిమాండ్ చేశారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన పర్యాటకులను స్మరిస్తూ శనివారం ఫిరోజ్‌గూడాలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, విద్యావంతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి దుబై గేటు వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

అల్లాపూర్: పర్యాటలకుపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో సీనియర్ సిటిజన్స్ ఫోరం, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు సూరిబాబు, విఠలయ్య, ఉమామహేశ్ గాయత్రినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు జితేంద్ర, రమణ, కృష్ణారావు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు సంతాపంగా శనివారం మూసాపేట్ చౌరస్తా నుంచి జనతా నగర్ సుభాష్‌చంద్ర బోస్ విగ్రహం వరకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమాయకపు ప్రజల ప్రాణాలు తీయడం ఉగ్రవాదుల పిరికిపంద చర్య అని శ్రవణ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచశీల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, బాబురావు, తుకారాం, ఇనుగంటి రాజు, అరుణ్, జైరాజ్, రాము, వీరాచారి, చిరంజీవి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్

మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే నాపై దాడి

చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్



సమావేశంలో మాట్లాడుతున్న చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు సీ.ఎస్ రంగరాజన్

పంజాగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): దళితులను భుజంపై ఎక్కించుకుని ఆలయంలోకి ప్రవేశింప చేసే మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే తనపై దాడి చేశారని చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ చెప్పారు. తనపై దాడి చేయడమే కాక అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. పరువు నష్టం దావా కూడా వేస్తానన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్, నగర ప్రధాన కార్యదర్శి కె.అర్వింద్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 7న తన ఇంటిపైకి 20 మందికి పైగా వచ్చి దాడికి పాల్పడ్డారని రంగరాజన్ తెలిపారు. రామరాజ్యం కోసం ఏం పని చేస్తున్నావని ప్రశ్నిస్తూ తన భుజంపై నామాలు ఉన్న చోట కాలుతో తన్నారని ఆయన చెప్పారు. ఉగాదిలోగా సైన్యాన్ని నిర్మించడమేకాక, వనరులు ఏర్పాటు చేయాలన్నారని గుర్తు చేశారు. చిన్న జీయర్ స్వామి తమ టార్గెట్ అంటూ వెళ్లిపోయారని రంగరాజన్ తెలిపారు.

వరంగల్ సభకు భారీగా తరలివెళదాం

● బీఆర్ఎస్ నాయకులు

● పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ



బాలానగర్‌లో నిర్వహించిన ర్యాలీలో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు

ఓల్డుబోయినపల్లి, బాలానగర్, ఫతేనగర్ ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళదామని ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఓల్డుబోయినపల్లి, బాలానగర్ డివజన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఇప్పటికే విసుగు వచ్చిందని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారని అన్నారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయా డివిజన్లలో పార్టీ జెండా ఆవిష్కరించారు. వరంగల్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తల తరలింపుపై ఫతేనగర్ డివిజన్‌కు చెందిన ముఖ్యనాయకులతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేశారు.

కేపీహెచ్‌బీకాలనీ: వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీశ్‌అరోరా శనివారం కోరారు. రజతోత్సవ సభలో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు.

చలో వరంగల్



ఓల్డుబోయినపల్లి: డివిజన్ నాయకులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహాయాదవ్

హైదర్‌నగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఉద్యమకారుడు రాములుగౌడ్‌లు కోరారు. నియోజకవర్గం నుంచి సుమారు 5వేల మంది వెళ్లడానికి 100బస్సులు, 200వెహికిల్స్ ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

గచ్చిబౌలి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ప్రపంచ సుందరి పోటీలు జరగనున్న దృష్ట్యా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ప్రణీత సంబంధింత అధికారులను దేశించారు. శనివారం తన చాంబర్‌లో సర్కిల్ పరిధిలోని శానిటేషన్ సూపర్‌వైజర్లు, అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి వీవీఐపీ జోన్ కావడం వల్ల నిత్యం దేశవిదేశాల నుంచి టూరిస్టులు వస్తుంటారని, వారికి మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రోడ్లపై చెత్త లేకుండా చూడాలని సూచించారు. విధి నిర్వహణలో అజాగ్రత్తగా ఉన్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప రాబోయే నెల రోజుల పాటు కార్మికులు, సిబ్బంది సెలవులు తీసుకోవద్దని ఆదేశించారు.


అరుణపారాయణం చేస్తున్న వేద విద్యార్థులు

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వేద విద్యార్థుల అరుణపారాయణం

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిషేక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేద పాఠశాలల విద్యార్థులు అరుణ పారాయణం నిర్వహించారు. లక్ష్మీనరసింహ స్వామివారికి నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో వేద విద్యార్థులు సుక్లయజుర్వేద కన్వసంహిత పారాయణం చేస్తుండగా స్వామివారికి విశేష అర్చన జరిగింది.

'వరంగల్ సభను విజయవంతం చేయాలి'

హైదర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కార్పొరేటర్ రోజాదేవి, ఉద్యమకారుడు రాములుగౌడ్ అన్నారు. కేసీఆర్ అధ్యక్షతన వరంగల్‌లో నేడు జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరుగుతుందని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితా సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఏఈఆర్ఓ ప్రణీత కోరారు. శనివారం తన కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ ఓటరు జాబితా తప్పులు తడకగా ఉందని, మరణించిన వారి పేర్లు ఇంకా ఉన్నాయని చెప్పారు. స్పందించిన ప్రణీత తగిన ఆధారాలతో వస్తే ఓటరు జాబితాను తప్పకుండా సవరిస్తామన్నారు. ఒకే చిరునామాతో వంద వరకు ఓటర్లు ఉన్నారని, ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించగా.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. తప్పులకు తావులేకుండా ఓటరు జాబితాను రూపొందించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎంఐఎం, టీడీపీ, జనసేన తదితర పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పరాయి మహిళతో భర్త..

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య
- కేసు నమోదు చేసిన పోలీసులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో పరాయి మహిళతో భర్త రాసలీలలు సాగిస్తుండగా భార్యకు అడ్డంగా దొరికిపోయాడు. భర్త మరో మహిళతో సహజీవనం చేస్తుండగా బంధువులతో వచ్చిన భార్య రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ఐడీపీఎల్‌కు చెందిన కర్రి దీప్తిరాణి(31)కి శ్రీకాకుళంకు చెందిన సనపాల శివాజీరావు(33)తో 2019లో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల పాప ఉంది. కొంతకాలంగా శివాజీరావు దీప్తిని దూరం పెడుతున్నాడు. ప్రతి చిన్న విషయానికి భార్య తో ఘర్షణ పడేవాడు. అనుమానం వచ్చిన భార్య అపార్ట్‌మెంట్‌లో పనిచేసే వాచ్‌మెన్, చుట్టుపక్కల వారితో వాకబు చేయగా శివాజీ మరో యువతితో సహజీవనం చేస్తున్నాడని తెలుసుకుంది. శనివారం దీప్తి, ఆమె బంధువులతో కలిసి నిజాంపేట రోడ్డులోని శివాజీరావు ఉంటున్న చోటుకు వెళ్లి యువతితో ఉన్న శివాజీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.


సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి, బీహెచ్‌ఈఎల్ శాఖ ప్రతినిధులు ఆరోపించారు. బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించి ఈ నెల 29న ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న ధర్నా గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, దేవేంద్రాచారి, సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ.. పెన్షనర్లు పలు సమస్యలతో దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 18 నెలలు గడిచినా మ్యానిఫెస్టోలో పేర్కొన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కరువు భత్యం, పీఆర్‌సీ తదితర సమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. దశలవారీగా చేపట్టే ఆందోళనల్లో భాగంగా 29న భారీ ధర్నా నిర్వహిస్తున్నామని, పెన్షనర్లు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి మోహన్, సభ్యులు బాల్‌రాజ్, గోవర్ధన్ రెడ్డి, నర్సింహగౌడ్, గిరిధర్‌సింగ్, జావిద్ అహ్మద్, రాష్ట్ర సంఘం కార్యదర్శి యాదయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు చేయూత అందిస్తాం

చందానగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు హోప్ ఫౌండేషన్ చేయూత అందిస్తుందని సంస్థ ఛైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. ఎంఐజీకి చెందిన సుంకు కావ్య(రెజ్లింగ్), హర్షవర్ధన్(బాక్సింగ్) రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఈ అక్కాతమ్ముళ్లకు అవసరమైన కిట్ల కొనుగోలు కోసం శనివారం ఆయన ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.


క్రీడాకారులతో ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విజయ్‌కుమార్

నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లే

- గుల్‌మోహర్ చౌరస్తా వద్ద తీవ్రంగా సమస్య
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు, వాహనదారులు


(గుల్‌మోహర్ చౌరస్తా)

గచ్చిబౌలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల పరిస్థితి సైతం ఇలానే ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా గుల్‌మోహర్ కాలనీ చౌరస్తాను అభివృద్ధి చేయకపోవడంపై ఇక్కడి ప్రజలు మండి పడుతున్నారు. పటాన్‌చెరువు, రామచంద్రాపురం, అశోక్‌నగర్, బీరంగూడతో పాటు నియోజకవర్గంలోని అనేక కాలనీలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ చౌరస్తా నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. వీరంతా గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ మార్గం ద్వారానే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దీంతో ఈ చౌరస్తా నిత్యం రద్దీగా ఉంటుంది.

భవిష్యత్తులో రద్దీ పెరిగే అవకాశం

గుల్‌మోహర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య కారణంగా నిత్యం రాకపోకలు సాగించే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బారులు తీరుతున్న వాహనాలతో రాకపోకలు సాగించలేని పరిస్థితులు ఉన్నాయి. ఈ చౌరస్తాకు అతి సమీపంలో 50 అంతస్తుల భవనాలు నిర్మితమవుతున్నాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి గుల్‌మోహర్ చౌరస్తాను విస్తరించాల్సిన అవసరం ఉందని, లేదంటే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఈ ప్రాంతవాసులు అంటున్నారు. చౌరస్తా విస్తరణ కోసం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పలుమార్లు అధికారులతో చర్చించినా ఎలాంటి ఫలితం ఉండటం లేదని తెలుస్తోంది.

అధికారులు స్పందించాలి

నియోజకవర్గంలో అన్ని చౌరస్తాలను విస్తరిస్తున్నారు కానీ గుల్‌మోహర్ చౌరస్తాను మాత్రం అభివృద్ధి చేయడం లేదు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. మరికొన్ని రోజుల్లో ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

\- బస్వరాజ్, స్థానికుడు

చౌరస్తాను త్వరలో విస్తరిస్తాం

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గుల్‌మోహర్ చౌరస్తాను త్వరలోనే విస్తరిస్తాం. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం.

\- ఆనంద్, డీఈ, శేరిలింగంపల్లి సర్కిల్


సమావేశంలో మాట్లాడుతున్న రంగరాజన్

మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే నాపై దాడి

- రంగరాజన్

పంజాగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): దళితులను భుజంపై ఎక్కించుకుని ఆలయంలోకి ప్రవేశింపచేసే మునివాహన ఉత్సవాలు చేస్తున్నందుకే తనపై దాడి చేశారని చిలుకూరు బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ చెప్పారు. తనపై దాడి చేయడమే కాక అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. పరువు నష్టం దావా కూడా వేస్తానన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్, నగర ప్రధాన కార్యదర్శి కె.అర్వింద్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 7న తన ఇంటిపైకి 20 మందికి పైగా వచ్చి దాడికి పాల్పడ్డారని రంగరాజన్ తెలిపారు. రామరాజ్యం కోసం ఏం పని చేస్తున్నావని ప్రశ్నిస్తూ తన భుజంపై నామాలు ఉన్న చోట కాలుతో తన్నారని ఆయన చెప్పారు. ఉగాదిలోగా సైన్యాన్ని నిర్మించడమేకాక, వనరులు ఏర్పాటు చేయాలన్నారని గుర్తు చేశారు. చిన్న జీయర్ స్వామి తమ టార్గెట్ అంటూ వెళ్లిపోయారని రంగరాజన్ తెలిపారు.


కొండాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ


పాపిరెడ్డికాలనీలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

గచ్చిబౌలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లలోని పలు ప్రాంతాల్లో రూ.8.5 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కొండాపూర్ ప్రాంతంలోని గోల్డెన్ తులీప్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేశామన్నారు. ఎక్కడైనా రోడ్లు సరిగా లేకుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, అమీద్‌పటేల్, గంగాధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాపిరెడ్డికాలనీలో..

చందానగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డికాలనీ, రాజీవ్‌గృహకల్పలో రూ.2.31 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీలేకుండా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

గచ్చిబౌలి పరిధిలో..

రాయదుర్గం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నవోదయకాలనీ, గోపన్‌పల్లి గ్రామం, సోఫాకాలనీ, సాయి ఐశ్వర్య, టెలికాంనగర్, వినాయక్‌నగర్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఫ్లైఓవర్ (ఫొటోలో ముఖద్వారం)

5న బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్ ప్రారంభం

చందానగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 5న బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించనున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా దీనిని ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభం కాగా నాలుగు లైన్లతో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. సర్వీస్ రోడ్డు, విద్యుత్ దీపాలు, వాల్ పెయింటింగ్ వంటి పనులు పూర్తిచేశారు. బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న డబ్బాలు, టీ స్టాల్స్‌తో పాటు ఇతర వ్యాపార సముదాయాలను తొలగించేందుకు జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు చందానగర్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎవరైనా ఆక్రమణల తొలగింపును అడ్డుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. రెండు, మూడు రోజుల్లో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అయితే చందానగర్ నుంచి అమీన్‌పూర్ వెళ్లే రోడ్డు వద్ద మంజీరా పైప్‌లైన్ లీకేజీలు ఉన్నాయి. జలమండలి అధికారులు ఈ సమస్యను పరిష్కరించనున్నారు.


ఉత్పత్తులను పరిశీలిస్తున్న యువతులు

ఇనార్బిట్ మాల్‌లో 'గ్రీన్ ఫ్లీ'

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ అనుకూల జీవనాన్ని ప్రోత్సహించడంతో పాటు స్థానిక హరిత బ్రాండ్‌లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించిన కార్యక్రమం గ్రీన్ ఫ్లీను ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ నిర్వహిస్తోంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫ్లీ శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. ఈ ఫ్లీలో భాగంగా సేంద్రీయ దుస్తులు, బయోడీగ్రేడబల్ హోమ్‌వేర్, సహజ సౌందర్య ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నామని ఇనార్బిట్ ప్రతినిధులు వెల్లడించారు. వేడుకల్లో భాగంగా కుండల వర్క్‌షాప్, బ్లాక్ ప్రింటింగ్ సెషన్‌లు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆదివారం అంతర్జాతీయ జాజ్ కళాకారునితో ప్రదర్శన ఉంటుందని తెలిపారు.


ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

హైదర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే గాంధీ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రపంచంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే గాంధీ ప్రార్థించారు.


గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో నిరసన తెలుపుతున్న స్థానికులు

హఫీజ్‌పేట్‌లో ర్యాలీ..

మియాపూర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని హఫీజ్‌పేట్‌లోని సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ వీజే చంద్రశేఖర రావు మాట్లాడుతూ.. కశ్మీర్ అందాలను చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరితీయాలని వారు కేంద్రాన్ని కోరారు.

గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో..

రాయదుర్గం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఉగ్రదాడిని ఖండిస్తూ గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో శనివారం కాలనీవాసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు.


సత్యసాయి పల్లకి సేవలో పాల్గొన్న కళాకారులు

ఘనంగా సత్యసాయి ఆరాధనోత్సవాలు

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి సమితి బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యసాయి ఆరాధన మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సమితి కన్వీనర్ కృష్ణమోహన్, బాలవికాస్ గురువులు అనిత, ఉదయ్, మహిళా కో ఆర్డినేటర్ రమాదేవిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు శ్రీజ, అమిత, తనిష్క, రిత్విక, చతుర్శ్రీలచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

బీఆర్ఎస్ జెండా చూస్తే భయమెందుకు?

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఫ్లెక్సీల తొలగింపుపై ఆగ్రహం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ జెండా చూస్తే కాంగ్రెస్ నేతలకు వణుకు పుడుతుందని, అందుకే రజతోత్సవ సభ ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించేందుకు అధికారులను పావులుగా వాడుతున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లో పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. కొద్ది గంటల్లోనే హైడ్రా అధికారులు వాటిని తొలగించారు. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని ఆరోపించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఫ్లెక్సీలను ఎలా తొలగిస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఫెక్సీలు ఏర్పాటు చేసుకుంటే తొలగించని అధికారులు బీఆర్ఎస్ ఫెక్సీలు తొలగించడంలో ఆంతర్యమేమిటని నిలదీశారు. బీఆర్ఎస్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడే అధికారులను రిటైర్డ్ అయినా సరే వదిలిపెట్టమని ఎమ్మెల్యే హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గానికి చెందిన ప్రమీలకు రూ.2.20లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమీల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కృష్ణారావు చెక్కును అందజేశారు.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న మాధవరం కృష్ణారావు



గాజులరామారం సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రజతోత్సవ ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ నేతల ఆందోళన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : వరంగల్‌లో ఈనెల 27వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఫ్లెక్సీలను కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది తొలగించారని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్సవాలు జరుగకుండానే ఫ్లెక్సీలను తొలగించడంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. శనివారం జంట సర్కిళ్ల కార్యాలయాల ముందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఫ్లెక్సీలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డిలకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి'

దుండిగల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలకు పాల్పడుతున్న సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ హన్మంతరావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డి.రాధపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో పాటు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు మాదిగ జర్నలిస్టు ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఎర్ర యాకయ్య తెలిపారు. 2023-24 సంవత్సరానికి పీహెచ్‌డీలో ప్రవేశం కోసం తాను పరీక్ష రాసి, ఇంటర్వ్యూకు హాజరైతే 57 మార్కులు వచ్చాయని, తనకంటే తక్కువగా 56 మార్కులు వచ్చిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పీహెచ్‌డీలో అడ్మిషన్ ఇచ్చారని, ఇది ఎలా సాధ్యమని యాకయ్య ప్రశ్నించారు. తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ సీట్లను డబ్బులకు అమ్ముకుంటున్న రిజిస్ట్రార్, అడ్మిషన్ల డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఐదు రోజుల్లో దొంగను పట్టేశారు!

● 21 తులాల బంగారం స్వాధీనం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ర్యాపిడో నడిపించే వ్యక్తి బుద్ధి వక్రమార్గం పట్టింది. అత్యాశకు పోయి దొంగతనం చేసి చివరికి కటకటాలపాలయ్యాడు. అతడి నుంచి సొత్తు రికవరీ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కేసును ఐదు రోజుల్లోనే ఛేదించారు. సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్‌కు చెందిన నవీన్ కుమార్ బతుకు దెరువు కోసం వలస వచ్చి నగర శివారులోని జీడిమెట్ల లోని గాయత్రినగర్ ఎలిగేన్స్ క్యాస్టల్ అపార్టుమెంట్‌లో అద్దెకు ఉంటున్నాడు. సంవత్సరం నుంచి ర్యాపిడో బైకర్‌గా పని చేస్తున్నాడు. అదే అపార్టుమెంట్ నం.401 ఫ్లాట్‌లో కేవీ రాజ్‌నారాయణ, జైలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నాడు. రోజూ మాదిరిగానే ఈనెల 21న రాజ్ కార్యాలయానికి వెళ్లారు. మధ్యాహ్న సమయంలో భార్య తాళం వేసి బయటకు వెళ్లింది. ఇదే అదునుగా భావించిన నవీన్ కుమార్ ఫ్లాట్ తాళాలు పగలు కొట్టి ఇంట్లో దాచిన 21 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లాడు. ఇంటికి తిరిగొచ్చిన దంపతులు ఇదే రోజు పేట్‌బషీరాబాద్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడి నుంచి 21 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని సెంట్రల్ పార్కులోని కీర్తిరెడ్డి బాయ్స్ హాస్టల్ వద్ద రోడ్డు పక్కన సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతి చెంది ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి గురించి స్థానికంగా ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. అనారోగ్య కారణాలతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి సంబంధీకులు ఉంటే ఫోన్ నం. 9490617221లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య



పూజాగుప్తా (ఫైల్)

దుండిగల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): చెరువులో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెందిన పూజాగుప్తా(35), జైసింగ్ గుప్తా దంపతులు కొన్నేళ్ల క్రితం దుండిగల్ తండా-2కు ఇద్దరు పిల్లలతో కలిసి వలస వచ్చారు. భార్యాభర్తలు ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇలా ఉండగా, శుక్రవారం ఓ మహిళ గాగిల్లాపూర్‌లోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని స్థానికుల సమాచారంతో పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మొదట గుర్తు తెలియని మహిళగా పోలీసులు కేసు నమోదు చేశారు.విచారణలో ఆత్మహత్య చేసుకున్న మహిళ పూజాగుప్తాగా తెలిసింది. మృతురాలి ఫోన్‌ను పరిశీలించిన పోలీసులకు కుటుంబ కలహాల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని మృతురాలు తీసుకున్న వీడియో కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఆర్థిక ఇబ్బందులతో ఫుడ్ డెలివరీ బాయ్ బలవన్మరణం



నాగదుర్గాస్వామి (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఫుడ్ డెలివరీ బాయ్ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపురానికి చెందిన టి.నాగదుర్గాస్వామి(40), నాగలక్ష్మి భార్యాభర్తలు. వీరు కుత్బుల్లాపూర్‌లోని వామనపురి శ్రీసాయి ఎలైట్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. ఈనెల 25వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటినుంచి బయటకు వెళ్లిన స్వామి సాయంత్రమైన తిరిగి రాకపోవడంతో భార్య పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. ఇలా ఉండగా, 26వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో చెట్టుకు ఉరేసుకుని వేలాడుతున్న స్వామి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆర్థిక ఇబ్బందులతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

గంజాయి విక్రేత అరెస్టు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన పటాన్ సల్మాన్‌ఖాన్ (26) ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి జీడిమెట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదురు బస్తీలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. డ్రైవింగ్‌తో వచ్చే డబ్బులు సరిపోక అక్రమ సంపాదన కోసం ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి కూలీలకు విక్రయిస్తారు. విశ్వసనీయ సమాచారం మేరకు సినీప్లానెట్ వెనుక భాగంలో కూలీలకు గంజాయిని విక్రయిస్తున్న పటాన్ సల్మాన్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకొని. అతడి వద్ద నుంచి ఒక కేజీ 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

'భూ భారతి'తో ప్రతీ భూ సమస్య పరిష్కారం

● అవగాహన సదస్సులో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న మేడ్చల్ కలెక్టర్

దుండిగల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): భూమి సంబంధ సమస్యల పరిష్కారంలో ధరణి చట్టం రెవెన్యూ అధికారుల చేతులు కట్టేసినట్లు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెస్తోందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం గండిమైసమ్మ, దుండిగల్ మున్సిపాలిటీలోని బహదూర్‌పల్లి మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దూలపల్లికి చెందిన ఓ మహిళ తమ భూమిని కొందరు కాజేసి, తమపై కేసులు బనాయించారని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, నీకు తగిన న్యాయం చేస్తానని కలెక్టర్ ఆమెకు హామీ ఇచ్చారు. బి-1 పాస్‌బుక్, పట్టా పాస్‌బుక్‌ల్లో వివరాల నమోదులో తప్పులు ఉన్నాయని, సరిచేయాలని రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం రైతులకు ఎంతో అనుకూలంగా ఉందని, ప్రతీ భూ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాదారుల పాస్ పుస్తకాలు, అప్పీళ్ల వ్యవస్థ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించడానికి భూభారతి తోడ్పడుతుందని, ధరణిలో పరిష్కారం కాని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందన్నారు. ఇనాం చట్టం, భూ దాన్ చట్టం, పీఓటీ చట్టంలో చాలా సమస్యలున్నాయని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు.

అవగాహన సదస్సులో రభస

కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లకు పడగలెత్తారని, రెవెన్యూ అధికారులు వారికి సహకరించారని భూ భారతి అవగాహన సదస్సులో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేమ్స్, సాధుయాదవ్, సురేష్‌లు ఆరోపించారు. దీంతో కొద్దిసేపు సభా ప్రాంగణం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కలుగజేసుకొని కాంగ్రెస్ నాయకులకు నచ్చజెప్పారు. సదస్సులో అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, మల్కాజిగిరి ఆర్‌డీఓ శ్యామ్ ప్రకాష్, దుండిగల్ తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, నాయకులు పాల్గొన్నారు.

పరికి చెరువులో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

జీడిమెట్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలోని సర్వేనెంబర్ 348/1లో గల పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేసి విక్రయిస్తూ, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మేడ్చల్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయలో జరిగిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్, నాయకులు సంజీవరెడ్డి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. తప్పుడు సర్వే నెంబర్లలో బాలకృష్ణ ఎకరాల కొద్దీ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దుండిగల్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దుండిగల్ వాసులు

దుండిగల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామంలో తాగునీటి సమస్య జఠిలంగా మారిందని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు అవసరమైన నీటిని సరఫరా చేస్తూ ప్రజా అవసరాలను తీర్చాలని దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌లో వచ్చే నీటిని ప్రజలకు సరిపడా సరఫరా చేయకుండా ప్రైవేట్‌గా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, దీని వల్ల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తుతుందని కమిషనర్‌కు వివరించారు. ఈవిషయమై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో పాండుగౌడ్, మహేష్, గోపాల్ యాదవ్, కృష్ణ, వేణుగోపాల్, శ్రీనివాస్ ఉన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యం



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నిజాంపేటలోని రమాదేవి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ శనివారం 20వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు చేసిన నాట్య నీరాజనం, కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఇందులో చిన్నారి బన్నీ బృందం చేసిన కూచిపూడి నృత్యం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. కాగా, మరికొందరు విద్యార్థులు చేసిన బ్రహ్మాంజలి, శివోహం, ఆనందతాండవం నృత్యాలు నయనానందకరంగా సాగాయి. ఓం నమఃశివాయ అంటూ నటరాజును కీర్తిస్తూ చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకుడు డాక్టర్ ఎ.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఆచారి కుంట పార్కులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ కీలకం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ ఎంతో కీలకమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆచారి కుంట చెరువును స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కమిషనర్ సాబేర్ అలీతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్ని నిధులు అవసరమైనా కేటాయించి ఆచారి కుంటను అభివృద్ధి చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగితే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మి షన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా, మీ సేవకుడిగా ఎన్ని నిధులైనా కేటాయించి ఆచారికుంట చెరువును అభివృద్ధి చే స్తామన్నారు.చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, హైమాస్ట్ లైట్లు, పిల్లల ఆట విడుపు కోసం పార్కు అభివృద్ధి చేసేందుకు అ వసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాయి బృందావనం ఎస్టేట్స్, వెంకటసాయి హోమ్స్, స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్స్ వాసులు ఎమ్మెల్యేను కలిశారు. అక్కడ బాలాజీ సూపర్‌మార్కెట్, డెంటల్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, రవికిరణ్, సాయి, బృందావన్ ఎస్టేట్స్ అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ఎర్లీబర్డ్'కు 4రోజులే గడువు

● ఇప్పటి వరకు జంట సర్కిళ్లలో రూ.27 కోట్ల ఆస్తి పన్ను వసూలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ఎర్లీబర్డ్ పథకం కింద శనివారం వరకు రూ.27 కోట్ల ఆస్తి పన్నును ప్రజలు చెల్లించారని ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు ఎర్లీబర్డ్ స్కీంలో పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని సూచిం చారు. ఉదాహరణకు ఒక ఇంటి యజమాని రూ.10 వేలను చెల్లించాల్సి వస్తే ఎర్లీ బర్డ్ ద్వారా రూ.9500 మాత్రమే చెల్లించాలని, అదే 2026 మార్చిలో చెల్లిస్తే వడ్డీతో కలిసి రూ.12200 లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఇప్పుడు పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రూ.24.10 కోట్ల పన్ను వసూలు టార్గెట్ పెట్టుకోగా శనివారం వరకు 18224 మంది రూ.15.40 కోట్లు, గాజులరామారం సర్కిల్ పరిధిలో 21486 మంది రూ.11.5 కోట్లు చెల్లించారని ఉప కమిషనర్లు వెల్లడించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

గాజులరామారం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలో జరుగుతున్న టీ జంక్షన్ అభివృద్ధి పనులను గాజులరామారం సర్కిల్ ఈఈ కృష్ణప్ప డీఈ తిరుపతి, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. 70 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను మూడు వారాల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఈఈ సూచించారు. త్వరలోనే రహదారి అందుబాటులోకి రానున్నదని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ కాలనీని అభివృద్ధి చేస్తా

● కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ కాలనీని అభివృద్ధి చేస్తానని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో రూ. 5 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీహాల్, ప్రహరీ ఎత్తు పెంచే పనులను ఆమె శనివారం పరిశీ లించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే తన ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో ఏఈ అశోక్, నాగరాజు, నర్సింగరావు, గోపాల్, శంకర్, స్వప్న, రమణయ్య, పండరీ బాబు, అశోక్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో స్వల్ప అగ్నిప్రమాదం

జీడిమెట్ల,ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జీడిమెట్ల హెచ్ఎంటీ సబ్‌స్టేషన్ సమీపంలోని మైదానంలో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులకు వెంటనే ఫైర్‌సిబ్బంది సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం హెచ్ఎంటీ ప్రాంతంలోని సబ్‌స్టేషన్ సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ఎండి ఆకుల వద్ద విద్యుత్ వైర్లలో షార్ట్ సర్క్యూట్ అయి మంటలు వచ్చాయి. చెత్తకు మంటలు అంటుకొని ఎగసిపడ్డాయి. సమీపంలో సబ్‌స్టేషన్ ఉండటంతో భారీ ప్రమాదం జరుగుతుందేమోనని స్థానికులు ఆందోళన చెందారు. ఫైర్ సిబ్బంది మంటలను సకాలంలో అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

నిజాంపేట్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన ఓ బాలుడిని బాచుపల్లి పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు బాచుపల్లి పోలీసులు. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన మారేడిమెట్ల హర్షవర్ధన్ (8)మల్లంపేట సెయింట్ మేరీస్ స్కూల్లో యూకేజీ చదువుతున్నాడు. కాజీపల్లిలోని తమ ఇంటి వద్దే శనివారం ఆ బాలుడు తప్పిపోయాడు. ఇలా ఉండగా, బాచుపల్లి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా బాచుపల్లి గ్రామంలో రోడ్డుపై హర్షవర్ధన్ కనిపించాడు. పోలీసులు ఆ చిన్నారిని స్టేషన్‌కు తీసుకొచ్చి వివరాలు అడుగగా తన తల్లిదండ్రుల వివరాలు తెలిపాడు. వెంటనే పోలీసులు తల్లిదండ్రులను పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు.

చెత్తకుప్పలో పసికందు మృతదేహం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): తల్లి పొత్తిళ్లలో హాయిగా నిద్రించాల్సిన ఓ పసి కందు కళ్లు తెరవక ముందే కన్నుమూశాడు. తల్లి దండ్రులకు భారమై లోకానికి దూరమైన విషాద ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. జీడిమెట్లలోని గ్రీన్ పార్కు కాలనీలోని ఓ ఖాళీ ప్రదేశంలోని చెత్త కుప్పలో పసికందు మృతదేహాన్ని తెల్ల టవల్‌లో చుట్టి గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సన్మానం పొందిన డ్రైవర్లు, కండక్టర్లతో మేనేజర్ అపర్ణా కల్యాణి

ప్రయాణికులు దేవుళ్లతో సమానం

● కూకట్‌పల్లి డివిజన్ మేనేజర్ అపర్ణా కల్యాణి

జీడిమెట్ల, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు మనకు దేవుళ్లతో సమానమని, ప్రయాణికులు లేకుంటే మన సంస్థ మనుగడ లేదని కూకట్‌పల్లి డివిజన్ మేనేజర్ అపర్ణా కల్యాణి అన్నారు. జీడిమెట్ల డిపోలో శనివారం నిర్వహించిన ప్రగతిచక్రం పురస్కారాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ప్రయాణికులు పట్ల డ్రైవర్లు, కండక్టర్లు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి మన్ననలు పొందాలని, రద్దీ సమయంలో ప్రతీ స్టేజీకు వచ్చిన వెంటనే ఆ పేరును తెలపాలన్నారు. కార్మికులందరూ వృత్తిలో మెరుగైన ప్రతిభ కనబరిచి జీడిమెట్ల డిపోను అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు ఆమె జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులతో కలిసి ప్రశంస పత్రాలు, నగదు అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది, సూపర్ వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.